## క్లుప్తంగా

### శ్రీశైలంలో ముగిసిన వరుణ జపాలు



పూర్ణాహుతి ద్రవ్యాలను హోమగుండానికి సమర్పిస్తున్న ఈఓ,అర్చకులు,వేదపండితులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం వర్షాభావ పరిస్థితులు తొలగి, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో వరుణహోమాలను, వరుణజపాలను జరిపించింది. వరుణదేవుని అనుగ్రహం వలన తగినంత వర్షాలు కురుస్తాయని ప్రతీతి. గత నెల 26 నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం ఈ జపాలు, హోమాలు ముగిశాయి. ఈ సందర్భంగా యాగ పూర్ణాహుతి జరిపించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎస్ లవన్న, స్వామివారి ప్రధానార్చకులు శివప్రసాద్‌స్వామి, అధ్యాపక పూర్ణానంద ఆరాధ్యులు, సీనియర్ వేద పండితులు గంటి రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

**పంట నమోదు తప్పనిసరి**

నందికొట్కూరు రూరల్ : మండలంలోని రైతులు తాము సాగు చేసిన పంటలను తప్పనిసరిగా వ్యవసాయాధికారులచే పంట నమోదు చేయించుకోవాలని ఏఓ షేక్షావలి సూచించారు. శనివారం మండలంలోని శాతకోట గ్రామంలో పంట నమోదు కార్యక్రమం చేపట్టారు.

**కోలుకోలేక కౌలురైతు మృతి**

కొత్తపల్లి: పురుగుల మందు సేవించి వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక కౌలురైతు మృతి చెందిన ఘటన శనివారం మండలంలోని నందికుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ బాబాఫక్రుద్దీన్ తెలిపిన వివరాల మేరకు నందికుంట గ్రామానికి చెందిన వంగల సుబ్బారెడ్డి(49) గత ఏడాది 15 ఎకరాలు, ఈ ఏడాది 5 ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని పంటలు సాగు చేశాడు. వీటి కోసం రూ.6 లక్షలకుపైగా అప్పులు చేశాడు. పత్తి, మొక్కజొన్న సాగు చేశాడు. అయితే పంటలు దెబ్బతిని నష్టాలు రావడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక గత నెల 30న ఇంట్లో పురుగుల మందు సేవించారు. కర్నూలులో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని ఏఎస్ఐ వెల్లడించారు.

**దరఖాస్తుల ఆహ్వానం**

శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం ప్రాజెక్ట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు–నేడు పనులకు సంబంధించి సివిల్ వర్క్ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వైవీ కొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు కళాశాల కార్యాలయంలో ప్రిన్సిపల్‌ను సంప్రదించి చేయబోయే సివిల్ పనుల వివరాలను తెలుసుకుని టెండర్లు సమర్పించాలని కోరారు. అదేవిధంగా కళాశాలలో ఖాళీగా ఉన్న నర్సింగ్ విద్యను బోధించుటకు తాత్కాలిక ప్రాతిపదికన అధ్యాపకులు కావలెనని, బీఎస్సీ నర్సింగ్ నందు 50 శాతం పైగా మార్కుల అర్హత కలిగిన వారు ఈ నెల 4వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. వివరాలకు 8500774960 కు సంప్రదించాలని తెలిపారు.

**లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి**

ఆత్మకూరు: జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్‌జడ్జి తేజసాయి కోరారు. పట్టణంలోని కోర్టులో శనివారం ఈ నెల 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సెబ్ సీఐ నాయుడు, సీఐ నాగభూషణం, ఎస్ఐలు కృష్ణమూర్తి, హుస్సేన్‌బాష పాల్గొన్నారు.

**6.731 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి**

శ్రీశైలంప్రాజెక్ట్: తెలంగాణ ప్రాంతంలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో శుక్రవారం నుంచి శనివారం వరకు 6.731 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ఉత్పాదన కోసం జలాశయం నుంచి 13,464 క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని దిగువ నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా 2,500 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1507 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శనివారం సాయంత్రానికి జలాశయంలో 82.0108 టీఎంసీల నీరు నిల్వగా ఉంది. డ్యాం నీటిమట్టం 850.90 అడుగులకు చేరుకుంది.

**నాణ్యమైన భోజనాన్ని అందించాలి**

మహానంది: పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని బండిఆత్మకూరు ఎంపీడీఓ వాసుదేవగుప్త తెలిపారు. బండిఆత్మకూరు మండలం నారాయణాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

**రహదారుల పరిశీలన**

శ్రీశైలంటెంపుల్: పరిపాలనా అంశాలలో భాగంగా శనివారం దేవస్థానం ఈఓ ఎస్ లవన్న ఆలయం ముందు భాగంలోని ప్రధాన రహదారులను పరిశీలించారు. రథశాల నుంచి పోస్ట్ ఆఫీస్ రోడ్లు, రథశాల నుంచి నందిమండపం రోడ్లను సందర్శించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ద్వారా దుకాణాలను తొలగించిన ప్రదేశంలో త్వరలో సాలు మండపాలు నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈఓ రహదారులను పరిశీలించారు. ఏఈ వి.రామకృష్ణ, మురళీధర్‌రెడ్డి, ఏఈఓ ఎం.హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

**విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి**

కొత్తపల్లి: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కాంతారావు నాయక్, జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు సూచించారు. శనివారం ఎర్రమఠం గ్రామంలో జిల్లా వైద్యాధికారుల బృందం పర్యటించింది. వారు మాట్లాడుతూ.. 'సాక్షి'లో శనివారం డెంగీ లక్షణాలతో బాలిక మృతి శీర్షికపై వార్త ప్రచురితం కాగా, క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టేందుకు వచ్చామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి ఎల్లప్పుడు వైద్య సేవలు అందించాలన్నారు.






వెలుగోడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, సున్నిపెంటలో జోహార్లు అర్పిస్తున్న దృశ్యం



బుక్కాపురం ఆర్‌బీకే వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



బండిఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

# ప్రజల హృదయాల్లో నిలిచిన వైఎస్సార్

- ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- వాడవాడలా మహానేతకు ఘన నివాళి

ఆత్మకూరు: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాలలో చిరంజీవిగా నిలిచారని ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. వైఎస్సార్ మృతి చెందిన పావురాలగుట్ట పరిధిలోని నల్లకాల్వ వైఎస్సార్‌స్మృతి వనం వద్ద శనివారం మహానేత వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ .. దివంగత వైఎస్సార్ భారత దేశంలో ఏ రాష్ట్రం చేయలేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రధానంగా ఉచిత విద్యుత్ అమలు చేసి దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా ఎదిగారని చెప్పారు. ప్రస్తుతం ఆరు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తున్నారని, ఈ ఘనత వైఎస్సార్‌దేనని చెప్పారు. రాయలసీమలో ఎత్తిపోతల పథకాలతో పాటూ జలయజ్ఞం పేరుతో పలు ప్రాజెక్టులను నెలకొల్పడమే కాకుండా ఈ ప్రాంతంలో సిద్దాపురం ఎత్తిపోతల పథకాలతో పాటూ పలు పథకాలు మంజూరు చేశారని గుర్తుచేశారు.



వైఎస్సార్ స్మృతివనంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శిల్పా, వైఎస్సార్‌సీపీ నాయకులు

**ఘనంగా వైఎస్సార్‌కు నివాళి..**

పావులగుట్ట పరిధిలోని నల్లకాల్వ స్మృతివనం వద్ద వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆ మహానేత విగ్రహం, చిత్రపటం వద్ద ఎథిక్స్ కమిటి చైర్మన్, శ్రీశైలం నియోజవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి, వైఎస్సార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. అంతకుమునుపు ఆత్మకూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి కార్యకర్తలు బైక్ ర్యాలీగా నంద్యాల టర్నింగ్ చేరుకుని, అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పాభువనేశ్వరరెడ్డి, ఆత్మకూరు, వెలుగోడు మండలాల అధ్యక్షులు సయ్యద్‌మీర్, అంబాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దేశంతిరుపం రెడ్డి, చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, ఎంపీపీ తిరుపాలమ్మ , పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు దరగమ్మ, జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ శాంతమ్మ పాల్గొన్నారు. కరివేనలో ఎంపీపీ తిరుపాలమ్మ, నాగన్న, సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

**సున్నిపెంటలో వైఎస్సార్ వర్ధంతి**

శ్రీశైలంప్రాజెక్ట్: దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా సున్నిపెంటలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు జోహార్‌వైఎస్సార్...జోహార్ అంటూ నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టి వెంకటరెడ్డి, రాష్ట్రర బీసీ సెల్ కార్యదర్శి, నంద్యాల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జింకా గుండయ్య యాదవ్, మండల నాయకులు భరత్‌రెడ్డి, ఆసాది ప్రవీణ్ దివ్యతేజ, మహమ్మద్ ఖాసీం పాల్గొన్నారు.

**మహానేత సేవలు మరువలేనివి**

మహానంది: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నేత శిల్పా భువనేశ్వరరెడ్డి అన్నారు. బుక్కాపురం ఆర్‌బీకే వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, మహానంది ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా పాలమహేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కుంచపు లక్ష్మీనరసమ్మ, సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, నాయకులు రఘురామిరెడ్డి, కుంచపు శ్రీనివాసులు, కొండా మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శరభారెడ్డి, రవిస్వామి పాల్గొన్నారు.

**వైఎస్సార్‌కు ఘన నివాళి**

వెలుగోడు: పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్, ఎంపీపీ లాలం రమేష్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, సర్పంచ్ జయపాల్, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహానేత సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ సులేమాన్, మండల కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

**బండిఆత్మకూరులో..**

రైతు బాంధవుడు, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని మరువలేమని బండిఆత్మకూరు మండల ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండల కేంద్రంతో పాటు ఏ.కోడూరు, ఈర్నపాడు, వివిధ గ్రామాల్లో శనివారం మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, సలహామండలి చైర్మన్ కృష్ణమల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానేత

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- వైఎస్సార్‌కు ఘన నివాళి

నందికొట్కూరు: ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెలే తొగురు ఆర్థర్ అన్నారు. శనివారం పట్టణంలోని కేజీ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2003లో పాదయాత్రతో రైతుల కష్టాలు తెలుకున్న గొప్ప మహానుభావుడు వైఎస్సార్.. ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి పేదల మదిలో మహానేతగా నిలిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్లు జాకీర్ హుసేన్, ధర్మారెడ్డి, సర్పంచ్ నవీన్, ఉప సర్పంచ్ భాస్కరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణ, ప్రసాద్, డాక్టర్ వనజ, ఇనాయతుల్లా, వెంకటేష్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



నందికొట్కూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

**వైఎస్సార్ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచాయి**

వైఎస్సార్ భౌతికంగా దూరమైన పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయి నిలిచారని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లాలు, చాంద్‌బాషా, రవూఫ్, అశోక్, కోఆప్షన్ సభ్యులు గఫార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల గుండెల్లో చిరస్థాయిగా..**

పాములపాడు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. శనివారం మహానేత వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు.

**వైఎస్సార్‌సీపీ లోకి 20 కుటుంబాలు**

మండలంలోని భానుముక్కల గ్రామం నుంచి దూదేకుల సామాజిక వర్గానికి చెందిన దాదాపు 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎసార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను మెచ్చి పార్టీ లోకి చేరామని దూదేకుల శాలు, ఘుర్తుజావలి, నబిసాహెబ్ తెలిపారు.

**రాఖీలు కట్టిన మహిళలు**

ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ వైఎస్సార్‌సీపీ నాయకురాలు భూమా రాములమ్మ, పాదుపు గ్రూపు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, సర్పంచు రామస్వామి, ఎంపీటీసీ నల్లమల రమాదేవి, కోఆప్టెడ్ ముర్తుజావలి, నాయకులు బాలీశ్వరరెడ్డి, రమణారెడ్డి, రాజన్న, జబ్బార్ పాల్గొన్నారు.

- మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి పూల మాల వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో చెలిమిల్ల ఎంపీటీసీ సురేష్, వేంపెంట సొసైటీ చైర్మన్ వెంకటస్వామి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారం పాల్గొన్నారు.

**వైఎస్సార్ ప్రజల గుండెల్లో బతికేఉన్నాడు**

జూపాడుబంగ్లా: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించి 14ఏళ్ల గడిచినా నేటికీ ప్రజల గుండెల్లో బతికే ఉన్నాడని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ తెలిపారు. శనివారం మండలకేంద్రమైన జూపాడుబంగ్లా సంతగేటు ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు బాల మద్దిలేటి, మొట్టబాలస్వామి వైఎస్సార్‌సీపీ నాయకులు జంగాలపెద్దన్న, కిరణ్‌కుమార్‌రెడ్డి, దిలీప్ రాజు,శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- సంతగేటులోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి, జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కోసిక తిరుమలేశ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ వై.వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోకలకృష్ణారెడ్డి, తరుణ్‌కుమార్‌రెడ్డి, మద్దిలేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మహానేతకు ఘన నివాళి**

నందికొట్కూరు రూరల్ : బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రనాయుడు వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీలు నాగేశ్వరావు, సురేష్, నాయకులు మాండ్ర వేదవతమ్మ, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ చందమాల సురేష్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

**చిరస్మరణీయుడు..**

పగిడ్యాల: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం స్థానిక బస్టాండులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, వైస్ ఎంపీపీలు పల్లె అరుణమ్మ, బోరెల్లి శ్యామలమ్మ, ఎంపీటీసీలు దాసరి ప్రియాంక, కళావతి, చంద్రమోహన్ నాయుడు, మిద్దె స్వాములు, పగడం గోపాల్, సర్పంచ్‌లు ఆంజనేయులు, పెరుమాళ్ల శేషన్న, సుజాత, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, కాటం రాధమ్మ, మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**రైతు బంధవుడు..**

కొత్తపల్లి: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమానికి కోసం కృషి చేసి రైతుబాంధవుడు అయ్యాడని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్‌కుమార్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వార్డు మెంబర్ ఏసురత్నం, మైనార్టీ నాయకులు షేక్ పెద్ద హుస్సేన్ వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, నాగ ఎల్లయ్య, శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అల్లూరులో వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి




పగిడ్యాలలో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న జెడ్పీటీసీ పుల్యాల దివ్య, నాయకులు



కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ, సొసైటీ చైర్మన్



పాములపాడులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన దూదేకుల కులస్తులతో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్.



మార్కెట్ యార్డులో వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ షేక్ రహత్



కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకుడు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్‌కుమార్

# జగనన్న గృహ నిర్మాణాల్లో డీఈ కృషి ఎనలేనిది

ఆత్మకూరు: పట్టణంలోజగనన్న గృహనిర్మాణాల్లో హౌసింగ్ డీఈ ఉమామహేశ్వరరావు కీలక పాత్ర వహించారని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని జగద్గురు మఠంలో శనివారం హౌసింగ్ డీఈ ఉమామహేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో 4,300 పక్కా గృహాల నిర్మాణంలో డీఈ పాత్ర మరువలేనిదని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి మంజూరు కానిది పట్టణంలో సెంటున్నర చొప్పున ఇళ్లస్థలాలు మంజూరు చేసేలా కృషి చేశారన్నారు. క్రమశిక్షణా బాధ్యతా యుతంగా ఉంటూ హౌసింగ్ శాఖ లో 30 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి అందరి ప్రశంసలు పొందారని కొనియాడారు.



హౌసింగ్ డీఈని సన్మానిస్తున్న ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి

**ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే..**

డీఈ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన ఉద్యోగ బాధ్యతలో ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ప్రోత్సాహం మరువలేనిదన్నారు. ఎమ్మెల్యే సలహాలు, సూచనలు తీసుకుంటూ వేల పక్కాగృహాలు నిర్మాణానికి కృషి చేశామన్నారు. అనంతరం డీఈని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, హౌసింగ్ ఏఈ ఉమామహేశ్వరరెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్ నాయుడు, రిటైర్డ్ ఏఈ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, ఆత్మకూరు, వెలుగోడు మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు సయ్యద్‌మీర్, అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పుల్లయ్య, నాయక్, మీరా తదితరులు పాల్గొన్నారు.

**వీఆర్ఏపై ఫిర్యాదు**

కొత్తపల్లి: మండలంలోని సిద్దేశ్వరం గ్రామానికి చెందిన వీఆర్ఏపై జనాలగూడెం, బలపాలతిప్ప, సిద్దేశ్వరం గ్రామస్తులు సుధాకర్, వెంకటరమణ, తిక్కస్వామి, శ్రీనివాసులు, నాగిరెడ్డి, కోటకొండ రాముడుతో పాటు మరికొందరు తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కి శనివారం ఫిర్యాదు చేశారు. సిద్దేశ్వరం గ్రామానికి చెందిన తలారి విజేయుడు తెలంగాణ బోటు నిర్వాహకుల వద్ద మాముళ్లు తీసుకొని వారికి సహకరిస్తూ.. తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక**

పగిడ్యాల: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది మండల వ్యాప్తంగా ఐదుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు విద్యాధికారులు సుభాన్, మురళీమోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, వెంకట రవికుమార్, అనురాధ, శివకుమార్‌రాజ్, ప్రసాద్‌లను కమిటీ ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

**రామకృష్ణ సేవలు మరువలేనివి**

ఆత్మకూరు: డివిజన్ సీపీఎం ఉద్యమ నిర్మాత, ఎత్తిపోతల పథకాల రథసారథి రామకృష్ణ సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజశేఖర్, రామేశ్వరరావు, నాగేంద్రుడు, రణధీర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో రామకృష్ణ 7 వర్ధంతి సభను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, శేఖర్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను పూర్తి చేయాలి

పగిడ్యాల: ఉపాధి సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అంబుడ్స్‌మన్ సురేంద్రకుమార్ సూచించారు. శనివారం స్థానిక బంగ్లా కట్ట శివాలయం కేసీ కాలువ వెంట బర్డ్ ప్లాంటేషన్ కింద సాగు చేసిన మామిడి తోటను పరిశీలించారు. పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపే రైతులను అవగాహన కల్పించి సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ఉపాధి హామీ పథకం వలన రైతులకు కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన బాధ్యత ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌లపై ఉందన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ వెంకటరమణ, ఏపీఓ మద్దిలేటి, టెక్నికల్ అసిస్టెంట్ వసుంధర తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు

పాములపాడు:ప్త ప్రభుత్వం అమలు పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని ఎంపీడీఓ గోపీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పింఛన్‌కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి విచారణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల కొత్త పింఛన్లు 156 వచ్చాయని, అంతేకాకుండా వెరిఫికేషన్‌లో ఉన్న 149 పింఛన్లు కూడా మంజూరు అయ్యాయన్నారు. వీరికి ఐదు రోజుల్లో నగదు అందజేస్తామని వివరించారు.

**కర్నూలుకు వెళ్లి పింఛన్ అందజేసి**

పాములపాడు: మండలకేంద్రానికి చెందిన గోపాలస్వామి అనే వ్యక్తి అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ సులోచన శనివారం కర్నూలుకు వెళ్లి పింఛన్‌సొమ్ము అందజేసింది.

పగిడ్యాల: ఎన్. ఘణపురం గ్రామానికి చెందిన వలంటీర్ మహబూబ్‌బాషా దాదాపు 60 కిలో మీటర్లు ప్రయాణించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షేక్ ముర్తుజాబీకి పింఛన్ అందజేసి గ్రామస్తుల ప్రశంసలకు పాత్రుడయ్యాడు.

జూపాడుబంగ్లా: మండలంలోని 11 సచివాలయాల పరిధిలో శనివారం సాయంత్రం నాటికి 94.47శాతం పింఛన్ల పంపిణీ పూర్తికావడంతో జిల్లాలో జూపాడు బంగ్లా మూడోస్థానంలో నిలిచింది. మండలం వ్యాప్తంగా 5,041 మందికి పలురకాల పింఛన్లు మంజూరు కాగా వారిలో 4,762 మందికి పింఛన్లు పంపిణీ చేయగా 94.47శాతం పూర్తయ్యాయి.

**279 కొత్త పింఛన్ల మంజూరు**

వెలుగోడు: మండలం కొత్తగా 279 పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ షేక్ అమానుల్లా తెలిపారు. ఇందులో మొదటి విడతగా 135 కొత్త పింఛన్లకు నగదు కూడా విడుదల అయినట్లు చెప్పారు. మిగతా 144 మందికి 3 లేదా 4 వ తేదీన రిలీజ్ అవుతుందన్నారు.